# భారతీయ జనతా పార్టీ

## ఎన్నికల మ్యానిఫెస్టో 2009

## సుదృఢనాయకుడు - సునిశ్చిత పాలన




## ముఖ్యాంశాలు

### పేదల సంక్షేమానికి పెద్దపీట

1. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు కిలో రూ.2 చొప్పున ప్రతి నెలా 30 కిలోల బియ్యం లేక గోధుమల సరఫరా. రేషన్ షాపులు(చౌకధరల దుకాణాలు) లోనే కాక ప్రై వేటు షాపులలో కూడా చెల్లుబాటయ్యే "ఆహార కూపన్ల" ద్వారా వీటిని కొనుగోలు చేసే విధంగా ఏర్పాటు.

2. నాలుగు శాతం(4%) వడ్డీ మించకుండా వ్యవసాయ రుణాలు.

3. అన్ని వ్యవసాయ రుణాల మాఫీ

4. వ్యవసాయ రాబడి భీమా పథకం ద్వారా రైతులకు పంటల దిగుబడి మరియు ధరలకు భీమా.

5. రానున్న ఐదేళ్ళ కాలంలో అదనంగా 35 మిలియన్ హెక్టార్ల భూమికి సాగునీరు

6. పట్టణప్రాంతాల్లో ని పేదలకోసం ప్రత్యేక పథకాలు - నాలుగుశాతం (4%) వడ్డీకే చిన్న వ్యాపారులకు రుణాలు వంటివి.

7. అసంఘటిత రంగ కార్మికుల జీవనోపాధి భద్రతకోసం 'వర్కర్స్ బ్యాంక్' ఏర్పాటు.

8. వేతన చట్టం సక్రమంగా అములు జరిగేలా చర్యలు. కనీస వేతనాల పెంపు.

## సర్వతోముఖ ఆర్ధికాభివృద్ధి

1. మౌలికరంగ ప్రాజక్టులలో ప్రభుత్వ పెట్టుబడులను గణనీయంగా పెంచడం ద్వారా లక్షలాదిమందికి ఉద్యోగావకాశాలు. శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయి కలల ప్రాజెక్టును సాకారం చేయడం కోసం : జాతీయ రహదారీ అభివృద్ధి పథకం కింద రోజుకు 15-20 కిలోమీటర్ల కొత్త రహదారుల నిర్మాణం; ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన(గ్రామీణ రోడ్ల పథకం) ద్వారా 500 కంటే అధిక జనాభాగల అన్ని గ్రామాలకు పక్కా రోడ్ల ఏర్పాటు.

2. వడ్డీ రేట్లు, పన్నులు తగ్గించడం వంటి చర్యల ద్వారా ప్రైవేటు రంగ పరిశ్రమలకు, సర్వీసురంగానికి ప్రోత్సాహకాలు కల్పించడం.

3. రూ. 3 లక్షల వరకూ ఆదాయపు పన్ను మినాహాయింపు. స్త్రీలకు, సీనియర్ సిటిజన్లకు రూ. 3.5 లక్షల వరకు మినహాయింపు

4. యాజమాన్యానికి, ఉద్యోగస్తులకు కూడా ఇబ్బందికరంగా మారిన "ఫ్రిన్జ్ బెనిఫిట్ ట్యాక్స్" సంపూర్ణంగా రద్దు.

5. సెంట్రల్ సేల్స్ టాక్స్ (సిఎస్టీ) రద్దు. జీఎస్టీపై 12-14 శాతం సీలింగ్.

6. స్టాక్ మార్కెట్లలలో కంపెనీలు మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడకుండా కట్టుదిట్టమైన నియంత్రణ. తద్వారా ప్రజల పెట్టుబడులకు భద్రత.

7. పేద ప్రజలకు సంవత్సరానికి 10,00,000 ఇళ్ళ నిర్మాణం. చతికిలబడిన రియల్ ఎస్టేట్ రంగాన్ని పునరుజ్జీవింపజేయడం. గృహ రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా పట్టణాలలో గృహ కొనుగోళ్ళను సులభతరం చేయడం.

8. విదేశీ బ్యాంకులలో మూలుగుతున్న నల్లధనాన్ని గుర్తించి వెలికి తీయడానికి అంతర్జాతీయ సహకారంతో పటిష్ట చర్యలు. విదేశీ బ్యాంకులలోని నల్లధనం రూ.25 లక్షల కోట్లు నుండి రూ.75లక్షల కోట్ల మధ్య వుంటుందని అంచనా. ఈ నల్లధనాన్ని తిరిగి తీసుకురావడం ద్వారా ప్రతి గ్రామంయొక్క జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి రూ. 4 కోట్ల చొప్పున కేటాయించడానికి సరిపోతుంది! ఈ సొమ్ముతో దేశంమంతటా రోడ్లు, కరెంటు, గ్రామీణ ప్రాంతాలలో స్కూళ్ళ నిర్మాణం చేపడతాం.

9. పర్యాటకరంగానికి చేయూత. దేశవ్యాప్తంగా 50 పర్యాటక కేంద్రాలను గుర్తించి ఆ ప్రాంతాలలో అన్ని మౌలిక సదుపాయాలను అభివృద్ధి పరుస్తాం. ఐదేళ్ళలో విదేశీ పర్యాటకుల సంఖ్యను రెండింతలు చెయడం ద్వారా పర్యాటక, అనుబంధ రంగాలలో కొత్త ఉద్యోగాలను కల్పిస్తాం.

10. చిన్న వ్యాపార రంగం (రీటేయిల్ సెక్టార్)లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులపై(ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్) నిషేదం. తద్వారా దేశీయ చిన్న వ్యాపారానికి చేయూత.

## దేశం లోపల, వెలుపల గల శత్రువులపై పోరాటం

1. మన దేశాన్ని శత్రువులనుండి రక్షించే విషయంలో బీజేపీ నిబద్ధత అందరికీ తెలిసిందే. సరిహద్దుల ఆవలినుంచిగాని, దేశం లోపలనుండి గాని తలెత్తే ఉగ్రవాదాన్ని నియత్రించడము మా మొదటి ప్రధాన్యతగా మేము భావిస్తాం. ఉగ్రవాదుల అణిచివేతకు కఠిన చర్యలు చేపడతాం. పోటా తరహాలో మొరుగైన చట్టాన్ని ప్రవేశపెడతాం. నిఘా వ్యవస్థను పటిష్టపరుస్తాం. 4000కిలోమీటర్ల పొడవైన సముద్ర తీర పరిపూర్ణ రక్షణకుగాను నావికా భద్రతా వ్యవస్థను పటిష్టపరుస్తాం.

2. అక్రమచొరబాటుదారులు అంతర్గత ఉగ్రవాద సంఘటనలకు మూలకారణం. అక్రమంగా ప్రవేశించిన విదేశీయులను గుర్తించి, వారిని నిర్బంధించి తిరిగి పంపడానికి చర్యలు చేపడతాం. బారత్ – బంగ్లాదేశ్‌ల సరిహద్దు కంచె ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేస్తాం. ఓటు బ్యాంకు రాజకీయాలతో యూపీఏ సర్కారు కంచె నిర్మాణాన్ని ఉద్దేశ్యపుర్వకంగా నిర్లక్షం చేసింది.

3. ఉగ్రవాద దాడులను మనమీదికి ఉసికొల్పుతున్న దేశాలను కొయర్సివ్ డిప్లొమసీ ద్వారా ప్రపంచంలో ఏకాకులను చేసి వారి దుశ్చర్యలను అడ్డుకుంటాం. విదేశీ ప్రోద్భలంతో దేశంలో పనిచేస్తున్న విచ్ఛిన్నకర శక్తులను నిర్మూలిస్తాం.

4. మావోయిస్టుశక్తులను తుదముట్టించేందుకు దేశవ్యాప్తంగా ఛత్తీస్‌ఘడ్ తరహా చర్యలను చేపడతాం.

5. పౌరులందరికీ సమగ్ర జాతీయ గుర్తింపు కార్డు (నేషనల్ ఐడెంటిటీ కార్డు) జారీచేస్తాం.

## కార్యరూపంలో "జై జవాన్"

1. సాయుధబలాలలో, ప్యారామిలిటరీ దళాలలో పనిచేస్తున్న అందరికీ ఆదాయపు పన్ను మినహాయింపు.

2. సాయుధబలాలకు ప్రత్యేక వేతన కమీషన్ ఏర్పాటుకు చర్యలు .

3. ఒక ర్యాంకు - ఒక పెన్షన్ (వన్ ర్యాంక్ - ఒక పెన్షన్) విధానం అమలుపరుస్తాం

4. మాజీ సైనికోద్యోగుల పునరావాసానికి, వారి ఉపాధికల్పనకు మెరుగైన పథాకాలను ప్రవేశ పెట్టేవిధంగా రాష్ట్రప్రభుత్వాలకు సలహాయిస్తాము.

## విద్యుత్ ఆదా విద్యుత్ ఉత్పత్తితో సమానం

ఇంధన వనరులు, విద్యుత్ అవసరాలు తీర్చడానికై

1. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న విద్యుత్ ప్రాజెక్టులను త్వరితగితిన పూర్తి చేయడం, కొత్త పవర్ ప్లాంటులను ఏర్పాటుచేయడం ద్వారా ఐదేళ్ళ కాలంలో అదనంగా 1,20,000 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తాం. దీనిలో 20% సాంప్రదాయేతర ఇంధన వనరుల నుండి సమకూరుస్తాం.

2. సాంప్రదాయేతర ఇంధనవనరులైన సౌర, వాయు, బయోమాస్ వంటి వాటిని వినోయోగించడం ద్వారా, మరియు జల విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా విదేశీ చమురు, గ్యాస్ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తాం

3. చమురు ఉత్పత్తిదేశాలలో చురుకైన దౌత్య, వ్యాపార చర్యలు చేపట్టడం ద్వారా మన దేశ ఇంధన అవసరాలు తీరేందుకు భద్రత కల్పిస్తాం

## మహిళా సాధికారత - జాతి బలోపేతం

1. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం ఎంతో విజయవంతంగా అమలు పరచిన 'లాడ్లీ లక్ష్మీ' పథకాన్ని దేశవ్యాప్తంగా అమలుపరుస్తాం. బడికి వెళ్ళే బాలికలకు నేరుగా నిధులను బదలాయించడం ద్వారా వారి చదువుకు ప్రోత్సాహం లభిస్తుంది. యువతులకు ఆర్థిక స్వావలంబన సమకూరుతుంది. 12వ తరగతి (ఇంటర్) పూర్తికాగానే రూ. 1.18 లక్షలు అందుతాయి.

2. రాజస్థాన్‌లో అధికారంలో ఉన్నప్పుడు బీజేపీ ప్రతిపాదించిన 'భమష' పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు పరచడానికి అనువైన చర్యలు తీసుకుంటాం. ఈ పథకం ద్వారా ప్రతి మహిళకు బ్యాంకు ఖాతా ద్వారా రూ. 1500 నేరుగా చెల్లిస్తారు. వేలిముద్రలతో పనిచేసే బయో మెట్రిక్ విధానం ద్వారా ఈ ఖాతాలను వాడుకోవచ్చు.

3. దేశవ్యాప్తంగా నిరుపేద 'బిపిఎల్' (దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న) కుటుంబాలలోని బడికి వెళ్ళే బాలికలందరికీ సైకిళ్ళు

4. గ్రామీణ ప్రాంతాలలోని స్త్రీలు స్వయం సహాయక బృందాల (ఎస్‌హెచ్‌జీ లు) ద్వారా స్వంత వ్యాపారాలను ఏర్పర్చుకొనేందుకు ప్రత్యేక పథకాలు

5. చట్టసభలలో స్త్రీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడానికి బీజేపీ కట్టుబడి ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లును సాధ్యమైనంత త్వరగా తీసుకువస్తాం

6. అంగన్వాడీ వర్కర్ల, సహాయకుల జీతాలను రెట్టింపు చేస్తాం. సమగ్ర శిశు అభివృద్ధి పథకానికి (ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డవలప్‌మెంట్ స్కీమ్ - ఐసీడీఎస్) వారు వెన్నుముక వంటివారు

7. ఉమ్మడి పౌర స్మృతి చట్టం లేకుండా భారత దేశంలోని అన్ని వర్గాలకు చెందిన మహిళలు పూర్తిగా సాధికారత పొందడం సాధ్యపడదని బీజేపీ నమ్ముతోంది. భారత రాజ్యాంగ ఆదేశిక సూత్రాలలో పొందుపరచబడిన యూనిఫాం సివిల్ కోడ్ అవశ్యకతను సుప్రీం కోర్టు కూడా అనేకసార్లు బలపరిచింది. అన్ని వర్గాలతో చర్చించి యూనిఫాం సివిల్ కోడ్ ను అమలుపరచడానికి బీజేపీ కట్టుబడి వుంది.

## యువత - జాతికి మూల స్తంభం

1. దేశ జనాభాలో 50శాతం ఉన్న యువతలో నిరాశ, నిస్పృహ, నిరుద్యోగాలను యూపీఏ సర్కారు పెంచింది. యువతలో బీజేపీ తిరిగి కొత్త ఆశలను చిగురింపజేస్తుంది. పెద్దఎత్తున వృత్తివిద్యా శిక్షణ కార్యక్రమాలు, కొత్త ఉద్యోగాల కల్పన పథకాలను ప్రవేశపెడతాం. గ్రామీణ, పట్టణప్రాంతలు రెండిటా ఈ కొత్త పథకాలను ప్రవేశపెట్టడంతాం

2. ఆర్థిక వ్యవస్థకు చెందిన ప్రతి రంగంలోనూ యువతలోని సామర్థ్యాన్ని వెలికితీయడానికి, సరైన మార్గంలో పెంపొందించాడినికి వీలుగా దేశవ్యాప్తంగా నేషనల్ నాలెడ్జ్ ఇంక్యూబేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తాం.

3. విద్యార్థులకు రుణాలు మరింత తక్కువ వడ్డీతో, అందుబాటులోకి తీసుకురావడానికి స్టూడెంట్ లోన్లపై వడ్డీ రేటును 4% శాతానికి పరిమితం చేస్తాం.

4. గ్రామీణ ప్రాంతాలలో 1.2 మిలియన్ ఐటీ ఆధారిత ఉద్యోగాలను బీజేపీ కల్పిస్తుంది. అన్ని వర్గాల వారికి కంప్యూటర్లు అందుబాటులో ఉండే విధంగా కంప్యూటర్ ధరలను గణనీయంగా తగ్గిస్తాం. ఐదేళ్ళలో అన్ని విద్యా సంస్థలకూ ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తాం. ప్రతి గ్రామాన్ని బ్రాడ్‌బ్యాండ్‌తో అనుసంధానం చేస్తాం.

5. ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ మరియు ఇతర అణగారిన వర్గాల యువత నైపుణ్యం పెంపొందించుకోవడానికి వెబ్ ఆధారిత శిక్షణ ద్వారా ప్రత్యేక ఏర్పాట్లు చేపడతాం.

6. యువతలో క్రీడా సామర్థ్యాన్ని వెలికితీసి పెంపొందించడానికి రూ. 5000 కోట్ల వ్యయంతో ప్రాజెక్టును ప్రారంభిస్తాం. క్రీడారంగంలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి( ముఖ్యంగా విద్యాసంస్థలలో), సుశిక్షితులైన 'కోచ్' లను (శిక్షణా సిబ్బందిని) నియమించడానికి, అంతర్జాతీయ పథకాలు సాధించిన క్రీడాకారులకు ఉద్యోగం కల్పించడానికి ఈ పథకం ఉపయోగపడుతుంది. క్రీడలను నిర్భంధ శిక్షణాంశంగా మారుస్తాం.

## ప్రజారోగ్యమే దేశ సౌభాగ్యం

1. పరిశుభ్రమైన త్రాగు నీరు ఒక ప్రాథమిక హక్కుగా చేయడానికి బీజేపీ కట్టుబడిఉంది. ప్రతి పౌరుడికి పరిశుభ్రమైన త్రాగునీటిని అందించడానికి బీజేపీ బృహత్ కార్యక్రమానికి శ్రీకారం చుడుతుంది.

2. ప్రైవేటు ఆసుపత్రులు, నర్సింగ్ హోములలో చట్టవిరుద్ధమైన పనులు జరగకుండా నియంత్రించేందుకు ప్రత్యేక అథారిటీని నెలకొల్పుతాం.

3. 2014 నాటికీ అందరికీ ఆరోగ్యం కల్పించేందుకు సమగ్ర పథకం

4. దేశవ్యాప్తంగా ప్రతిఒక్కరికీ వైద్యసౌకర్యం కల్పించేందుకు 'డయల్ 108' అంబులెన్స్ ఏర్పాటు.

5. ఎఐఐఎమ్ఎస్ తరహాలో ఆరు అత్యాధునిక వైద్య సంస్థల ఏర్పాటు. ఎన్డీఏ గతంలో రూపొందించిన ఈ ప్రతిపాదనను యూపీఏ ప్రభుత్వం నిర్లక్షం చేసింది. వచ్చే ఐదేళ్ళలో వీటి ఏర్పాటుకు బీజేపీ కృషిచేస్తుంది.

6. మాత శిశు సంరక్షణకు ఉద్దేశించిన జనని సురక్షా పథకాన్ని మరింత సమర్ధంగా అమలు చేస్తాం

7. ఆయుర్వేద, యోగా, యునాని వంటి వైద్య విధానాలను అభివృద్ధిచేయడానికి నిధులు సమకూరుస్తాం

8. దేశాఅభివృద్ధికి జనాభా నియంత్రణ / స్థిరీకరణ కీలకం. వివిధ వర్గాలతో చర్చించి ఈ దిశగా పథకాలు అమలుచేస్తాం.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కంకణం

1. అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించేందుకు బీజేపీ చిత్తశుద్ధితో కృషిచేస్తుంది. షెడ్యూల్ కులాలు, తెగల మరియు మైనారిటీలలో పేదరికాన్ని రూపుమాపి వారి అభ్యున్నతికి విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు బీజేపీ పాలిత రాష్ట్రాలు ఇప్పటికే ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయి. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ఈ పథకాలను మరింతగా మెరుగుపరిచి వాటిలో అత్యంత విజయవంతమైన పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తాం. ఈ పథకాల అమలులో వెనుకబడిన ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, అటవీ కొండ ప్రాంతాలకు ప్రధాన్యత యిస్తాం.

2. ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాల వారితోపాటూ ఆర్ధికంగా వెనుకబడిన వర్గాల ప్రజలకు విద్యా ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ల అమలు.

## వృద్ధులు

నాగరికత విలువను పెంపొందించడంలో, జాతి నిర్మాణంలో సీనియర్ సిటిజన్ల ప్రాధాన్యతను బీజేపీ గుర్తిస్తోంది. ప్రయాణ సౌకర్యాలు పొందేందుకు వృద్ధుల వయసును 65 నుంచి 60కి తగ్గించేందుకు పార్టీ కట్టుబడి ఉంది. వారికి తక్కువ వడ్డీకీ రుణ సౌకర్యం, వివక్షలేకుండా భీమా సౌకర్యం కల్పిస్తాం

## పర్యావరణ పరిరక్షణ

1. కాలుష్య రహిత టెక్నాలజీలను ఉపయోగించడం ద్వారా వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్‌ల నియంత్రణకు ప్రాధాన్యం.

2. ఉత్తర భారతంలోని నదులకు పుట్టినిల్లైన హిమాలయ పర్వత శ్రేణులలో గ్లేసియర్లు (మంచు కొండలు) కరగటాన్ని అరికట్టే చర్యలుకు ప్రాధాన్యం

3. అడవుల అభివృద్ధి, సంరక్షణకు కృషి

4. జాతీయ జంతువు పులి, ఇతర వన్యప్రాణులను, వాటి ఆవాస స్థలాలను సంరక్షించడం. విభిన్న జంతుజాతులను కనుమరుగు కాకుండా కాపాడేందుకు కృషి

## మన నాగరికత రక్షణ

1. అయోధ్యలో అద్భుతమైన రామ మందిర నిర్మాణానికి బీజేపీ కట్టుబడివుంది.

2. రామసేతును ధ్వంసం చేయడానికి బీజేపీ ఎట్టిపరిస్థితులలో అంగీకరించదు. ప్రత్యామ్నాయ సేతు సముద్రం ప్రాజెక్టు చేపడతాం.

3. పవిత్ర గంగా తదితర పెద్ద నదులను పరిశుభ్రపరచడం. ఈ బృహత్తర కార్యక్రమంలో స్థానికులకు భాగస్వామ్యం కల్పించడం.

4. గోసంరక్షణ బీజేపీ విశ్వాసానికి సంబంధించిన అంశం. ఇందుకోసం శాయశక్తుల కృషి చేస్తాం.

5. ఆర్టికల్ 370 అమలులో ఉన్నంతకాలం జాతీయ సమగ్రత సాధ్యపడదు. ఈ అధికరణాన్ని తొలగించే విషయంలో బీజేపీ రాజీపడదు.